# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

బుధవారం | 09 సెప్టెంబరు , 2026 | పేజీలు : 06


# ప్లాస్టిక్‌కు చెక్.. జ్యూట్ బ్యాగులే బెస్ట్

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసరాల పంపిణీ




**ప్రజాపక్షం/చండూరు:** పట్టణ ప్రగతిలో కీలక భూమిక పోషిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి చండూరు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్ధ్య సిబ్బందికి నిత్యావసర సరుకులను అందజేశారు. ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిషేధించాలనే సంకల్పంలో భాగంగా సబ్బులు, బెల్లం, కొబ్బరి నూనె వంటి సరుకులను పర్యావరణ హితమైన జ్యూట్ బ్యాగుల్లో పంపిణీ చేయడం విశేషం. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు లేకుంటే పట్టణం అపరిశుభ్రంగా మారుతుంది.వారి చెమట చుక్కలతోనే ప్రజలు తరువాయి 2లో...

# ప్రభుత్వం రాజ్యాంగ హక్కులు కాలరాస్తుంది

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా హామీల అమలును ప్రశ్నించే ప్రతిపక్ష గొంతులను పోలీసు బలంతో నొక్కేయిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తూ రాజ్యాంగ హక్కులను కాలరాస్తుందని మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బిఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఖమ్మం క్రాస్ రోడ్లన్ని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయమంటే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగుతుందన్నారు. రాష్ట్రంలో రైతులు, విద్యార్థులు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతిపక్షం ప్రశ్నిస్తే పోలీసులతో అణిచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వ తరువాయి 2లో



మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్



# వెయ్యి రోజుల అభివృద్ధిని ప్రజల ముందుంచాం

### 1000రోజుల ప్రజాపాలన పూర్తి చేసిన సందర్భంగా ప్రజా వికాస ర్యాలీ

### 5వేల బైకులు, 11వేల మందితో దద్దరిల్లిన దేవరకొండ

### ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజా పాలన 1000రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా వికాస ర్యాలీ విజయవంతంగా జరిగింది. దేవరకొండ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(మార్కెట్ యార్డ్) నుండి బస్టాండ్ వద్ద ఉన్న డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన భారీ ర్యాలీలో 5వేల బైకులు, 11వేల మందికి పైగా నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు. భారీ జనసందోహంతో దేవరకొండ పట్టణం కాంగ్రెస్ శ్రేణుల నినాదాలతో మార్మోగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ దేవరకొండలో కనిపించిన ఈ జనసంద్రం కాంగ్రెస్ ప్రజా పాలనకు ప్రజలు ఇచ్చిన మద్దతుకు నిదర్శనం అని ఇది కేవలం బైక్ ర్యాలీ కాదు... వెయ్యి రోజుల పాలనలో చేసిన అభివృద్ధికి ప్రజల ముందుంచిన అభివృద్ధి నివేదిక అని మా దగ్గర మాటలు మాత్రమే కాదు పనులు, గణాంకాలు, రికార్డులు ఉన్నాయని అన్నారు. నియోజకవర్గంలో రూ. 369కోట్ల రైతు రుణమాఫీ జరిగిందని, సన్న వడ్లకు క్వింటాలకు రూ.500బోనస్ అందించామని తెలిపారు. ఎస్ఎల్‌బిసి, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పనులను వేగవంతం చేసి చివరి ఎకరాకు సాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలో 15వేల కొత్త రేషన్ కార్డులు అందించామని, తరువాయి 2లో

# వివి జి రాంజి పనులు పరిశీలించిన జడ్పి సిఇఒ




# భూసేకరణ పనులు వేగవంతం

### అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్



# వెయ్యి రోజుల అభివృద్ధిని ప్రజల ముందుంచాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రతి యూనిట్‌కు నెలకు 6కిలోల సన్నబియ్యం అందిస్తున్నామని తెలిపారు. 32,127కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందుతోందని, దాదాపు 3వేల ఇందిరమ్మ ఇళ్లు పూర్తయి గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణాలు, విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తున్నామని కొల్‌ముంతల్‌పహాడ్ వద్ద రూ. 200 కోట్ల యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, దేవరకొండ ప్రభుత్వ హైస్కూల్‌ను తెలంగాణ పబ్లిక్ స్కూల్‌గా అభివృద్ధి చేయడం, ఐటిఐని అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ సెంటర్‌గా మార్చడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. 252కిలో మీటర్ల రోడ్డు....రూ. 422కోట్ల అభివృద్ధి పనులు....ఆర్అండ్ బి ద్వారా 137కి. మీకు రూ. 272కోట్లు, పంచాయతీ రాజ్ ద్వారా 115 కిమీ రూ. 150కోట్లు మొత్తం 252కి. మీ రహదారి అభివృద్ధికి రూ. 422 కోట్ల పనులు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

పదేళ్ల అధికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు చేసిన పనులపై సమాధానం చెప్పాలని కేసిఆర్ ప్రజల మధ్య ఉండాల్సింది పోయి ఫాంహౌజ్‌కు పరిమితమయ్యారని, కేటీఆర్, హరీష్‌రావులు గాలి మాటలు మాట్లాడుతున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. వెయ్యి రోజుల పాలన అంటే క్యాలెండర్‌లో ఒక సంఖ్య కాదని ప్రజల జీవితాల్లో కనిపిస్తున్న మార్పు అని గతాన్ని రికార్డులతో చూద్దాం...వర్తమానాన్ని పనులతో చూద్దాం... భవిష్యత్తును ప్రణాళికతో నిర్మిద్దాం.. అభివృద్ధిని కాగితాలపై కాదు... ప్రజల జీవితాల్లో కనిపించాలి అని ఎమ్మెల్యే బాలునాయక్ స్పష్టం చేశారు.

# ప్లాస్టిక్‌కు చెక్.. జ్యూట్ బ్యాగులే బెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవిస్తున్నారు. వారి సేవలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మున్సిపాలిటీ అభివృద్ధిలో వారు అంతర్భాగం అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి, డ్రైనేజీ వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లుతోందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్లాస్టిక్ బ్యాగులను వద్దని, జ్యూట్, క్లాత్ బ్యాగులను వాడాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ ఎల్.మల్లేశం మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఎండ, వాన, చలి అనే తేడా లేకుండా ఉదయం నుండే విధులు నిర్వహిస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్నారని కొనియాడారు. వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి మున్సిపాలిటీ అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు కటికం రమేష్, కొండ్రెడ్డి మధు, కోఆప్షన్ సభ్యులు కల్లెట్ల చంద్రకళ మారయ్య, మొగుదాల సత్తమ్మ,మేనేజర్ జి.రాములు, వార్డు ఆఫీసర్లు జి.శ్రీరాములు, ఎ.జగన్, బి. సాయిరాం, ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ఎం.అరవింద్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వం రాజ్యాంగ హక్కులు కాలరాస్తుంది

(మొదటి పేజీ తరువాయి)

నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంగిరేకుల నాగార్జున, జీడి బిక్షం, నెమ్మాది బిక్షం, ఉప్పల ఆనంద్, బండారు రాజా, సవరాల సత్యనారాయణ, బూర బాల సైదులు, తూడి నర్సింహారావు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని రూమ్ టు రీడ్, మరో గ్రంథాలయ ఉద్యమ పిలుపు మేరకు మిర్యాలగూడ డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంచేందుకు సామూహిక పుస్తక, కథా, పద పఠన కార్యక్రమాలను చేపట్టినట్లు మరో గ్రంథాలయ ఉద్యమ నిర్వాహకుడు కస్తూరి ప్రభాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో చదివే అలవాటును పెంపొందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. డివిజన్‌లోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వయంగా పుస్తకాలు చదివి వినిపించడంతో పాటు విద్యార్థులచేత చదివించే కార్యక్రమాలను నిర్వహించినట్లు వివరించారు. చిన్నతనం నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవడం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానాభివృద్ధి, సృజనాత్మకత పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు గులాం అహ్మద్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# 1104 సంఘంతోనే కార్మిక సమస్యల పరిష్కారం

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయి బాబు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** 1104 సంఘం బలంగా ఉంటేనే కార్మిక సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.సాయిబాబు అన్నారు. పట్టణంలోని రత్నా ఫంక్షన్ హాల్‌లో మంగళవారం నల్లగొండ ప్రాంతీయ కార్యవర్గ అధ్యక్షులు జైపాల్ రెడ్డి అధ్యక్షతన సన్మాన,అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయి బాబును,నూతనంగా రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి నిమ్మచెట్ల వెంకటయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ సర్కిల్ ఎస్ఈ శ్రీనివాసులు, విశిష్ట అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు వి.వెంకటేశ్వర్లు, సలహాదారు ఆర్ జనార్ధన్ రెడ్డి, డిఈలు గణేష్, బాల్య, కంపెనీ అధ్యక్షులు ఏ.వేణు, కార్యనిర్వాహక అధ్యక్షులు ఎన్. వెంకన్న హాజరయ్యారు. సర్కిల్ ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ నిబద్ధతకు నిదర్శనంగా నిలిచే సంఘాల్లో 1104 సంఘం ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. సాయి బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఉద్యమంలో 1104 యూనియన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. యాజమాన్యం, ప్రభుత్వాలు సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని, అందుకే టిజిపిఈజెఏసి ఆధ్వర్యంలో గాంధేయ మార్గంలో నిరసనలు, గత నెల 19న మహాధర్నా చేపట్టామన్నారు. గత నెల 29న జరిగిన సంయుక్త సమావేశంలో 14 సమస్యలపై చర్చించామ తెలిపారు. 15 రోజుల్లో సానుకూల స్పందన రాకుంటే జెఏసి తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.1104 సంఘంపై విశ్వాసంతో ఉద్యోగులు, ఆర్టిజన్, కాంట్రాక్టు కార్మికులు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర,కంపెనీ నాయకులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అరెస్టులతో మా అడుగులు ఆగవు



## బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మద్దతుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రానికి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డిని పోలీసులు మార్గమధ్యలో అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ కు తరలించారు. తెలంగాణ ఆత్మగౌరవం కోసం, తెలంగాణ ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న కేసీఆర్‌కు అండగా నిలిచేందుకు తాను ఎర్రవల్లికి బయలుదేరానని, ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా తనను అడ్డుకుందని ఆరోపించారు. పోలీస్ స్టేషన్ నుంచి ఆయన మాట్లాడుతూ.. అరెస్టులతో మా అడుగులు ఆగవు, అణచివేతలతో మా ఉద్యమం ఆగదు, కేసీఆర్ సార్‌కు మా మద్దతు ఎన్నటికీ తగ్గదు అని నినదించారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా,ఎన్ని అరెస్టులు చేసినా ప్రజల కోసం, తెలంగాణ ఆత్మగౌరవం కోసం తమ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. కేసీఆర్‌కు అండగా నిలవడం తమ బాధ్యతని, ఆయన కోసం పోరాటమే తమ ఉద్యమమని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న మోసాలకు, దుర్మార్గాలకు, దౌర్జన్యకాండకు భయపడేది లేదని అన్నారు. ఎన్ని అక్రమ నిర్బంధాలు చేసినా ఉవ్వెత్తున ఎగసిపడతాం, నిన్ను వదిలిపెట్టేది లేదు అని సిఎం రేవంత్ రెడ్డి అని హెచ్చరించారు.

# సిఎం, ఎమ్మెల్యే శంకర్‌పై కేసు నమోదు చేయాలి



**ప్రజాపక్షం/త్రిపురారం:** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కేసీఆర్ చనిపోవాలని కోరుకుంటున్నామని, అందుకే దప్పులు పట్టిస్తున్నామని వివక్షపూరిత, క్రూరమైన భాష వాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఆయనను ప్రేరేపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం త్రిపురారం మండల బీఆర్ఎస్ నాయకులు త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యంలో ఇది సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు కార్యక్రమంలో మండల నాయకులు బైరం కృష్ణ, అనుముల సుధాకర్ రెడ్డి, అనుముల శ్యాంసుందర్ రెడ్డి, అనుముల శ్రీనివాస్ రెడ్డి, జంగిలి శ్రీనివాస్, తాటికొండ తిరుపతి,షేక్ దస్తగిరి, నగిరి వెంకన్న, జంగిలి రామలింగం, నగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భూసేకరణ పనులు వేగవంతం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల భూసేకరణ పనులను వేగవంతం చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భూసేకరణ పురోగతిపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఇప్పటివరకు భూములు ఇచ్చిన రైతులకు చేసిన చెల్లింపులు, పాస్ అయిన అవార్డులు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ పూర్తయిన ప్రాంతాల్లో అవార్డులు త్వరితగతిన పాస్ చేసి ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నారు. భూసేకరణ, పరిహారం చెల్లింపులు, నిర్మాణ పనుల మధ్య సమన్వయం పెంచి నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని సూచించారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ కింద కల్పించాల్సిన సౌకర్యాలు ప్రయోజనాలను వేగంగా అందించాలని, ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దేవరకొండ సబ్ కలెక్టర్ కరోలిన్ చింగ్ థియాన్ మావి, ఏఎంఆర్‌పీ భూసేకరణ స్పెషల్ కలెక్టర్ డి.మాధురి, ఇంజనీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఊరేగింపుల్లో డిజెలకు అనుమతి లేదు

## సిఐ రాజశేఖర్ రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** వినాయక చవితి ఉత్సవాలు,నిమజ్జన ఊరేగింపుల సందర్భంగా ఎలాంటి డీజే సౌండ్ సిస్టమ్స్‌కు అనుమతి లేదని నల్గొండ వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణతో పాటు ధ్వని కాలుష్యాన్ని నివారించే చర్యల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. పట్టణ ప్రజలు,గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను,నిబంధనలను కచ్చితంగా పాటించి, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.నిబంధనలను ఉల్లంఘించి డీజేలు ఏర్పాటు చేస్తే సౌండ్ సిస్టమ్‌లను సీజ్ చేయడంతో పాటు సంబంధిత నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ రాజశేఖర్ రెడ్డి హెచ్చరించారు.

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహణ

## సిఐ దూదిరాజు

**ప్రజాపక్షం/మర్రిగూడ :** నిబంధనలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని నాంపల్లి సిఐ దూదిరాజు పేర్కొన్నారు.మంగళవారం పోలీస్ స్టేషన్‌లో మండలములోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ నిర్వాహకులతో సమావేశము ఏర్పాటుచేసిన సందర్భంగా మాట్లాడుతూ గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన నుంచి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తావు లేకుండా చూసుకోవాలని సూచించారు.విగ్రహాల ప్రతిష్టాపనకు పోలీసుల అనుమతి తప్పనిసరి అని మండపాల ఏర్పాటు,విద్యుత్ సౌకర్యాలు,లైటింగ్,సీసీ కెమెరాల ఏర్పాటు తదితర అంశాలో జాగ్రత్తలు పాటించాలన్నారు.మండపాల వద్ద 24 గంటల భద్రత చర్యలకు నిర్వాహకులు బాధ్యత తీసుకోవాలని మండపాల ఏర్పాటు పటిష్టంగా అమర్చుకోవాలని,అనుమతులు లేకుండా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించరాదని అధిక శబ్దంతో కూడిన సౌండ్ సిస్టంలు, డీజేల వినియోగం నిషేధమని గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఎస్ఐ బి.రాంబాబు, సిబ్బంది ఉన్నారు.



## తాత మధును ఎమ్మెల్సీ నుండి బర్తరఫ్ చేయాలి

**ప్రజాపక్షం/నకిరేకల్:** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును ఆ పదవి నుండివెంటనే బర్తరఫ్ చేయాలని. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధుచేసిన వ్యాఖ్యలకు దళిత సమాజానికి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూ త్ కాంగ్రెస్ నాయకులు చెనగొని రాజశేఖర్, జవాజీ ప్రమోద్, పందిరి సతీష్,వంటెపాక యాదగిరి, ఎండి యూసుఫ్, మాచర్ల శేఖర్, హరీష్, నవీన్ పాల్గొన్నారు.

## చందూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి

**ప్రజాపక్షం/చందూరు:** చందూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి ,పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఐ చందూరు మండల కార్యదర్శి నల్పరాజు సతీష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన చందూరులో మాట్లాడుతూ మండలంలో వర్షా భావ పరిస్థితుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. సాగు కోసం పెట్టుబడులు పెట్టిన రైతులకు ఎల్‌నినో ప్రభావం వలన తీవ్రంగా నష్టపోవడం జరిగిందని అన్నారు. చందూరు మండలంలోని రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే అంచన వేసి కరువు మండలంగా ప్రకటించి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరాకు 20వేల రూపాయల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. లేని యెడల భారత కమ్యూనిస్టు పార్టీ రైతుల పక్షాన నిలబడి నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు.

## ఎంఇఎఫ్ జాతీయ కోర్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/మునగాల:** మాదిగ ఉద్యోగ సమైక్య జాతీయ కోర్ కమిటి వైస్ చైర్మన్‌గా మండలంలోని విజయరాఘవపురం గ్రామానికి చెందిన డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లును నియమించినట్లుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు అదేశాలు జారీ చేశారు. వీరు విద్యార్థి దశలో 1995లో ఉమ్మడి నల్గొండ జిల్లా మాదిగ విద్యార్థి సంఘం జిల్లా కోకన్వీనర్‌గా, తదనంతరం ఉస్మానియా యూనివర్సిటీలో మాదిగ విద్యార్థి సమాఖ్య కన్వీనర్‌గా పనిచేశారు. 1998లో ఉపాధ్యాయునిగా నియామకమైన తర్వాత మాదిగ ఉద్యోగ సంఘంలో కోదాడ నియోజకవర్గ కార్యదర్శిగా, జిల్లా అధ్యక్షునిగా పనిచేశారు. తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగ సంఘం సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. 2021నుంచి 2026 వరకు ఎంఇఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ ఎంఇఎఫ్ జాతీయ కోర్ కమిటి వైస్ చైర్మన్‌గా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత 33 సంవత్సరాల నుండి మాదిగ జాతి సేవకు గుర్తింపుగా మందకృష్ణ మాదిగ అప్పజెప్పిన బాధ్యతను గౌరవంగా భావిస్తున్నామన్నారు.

## సన్న వరి సాగు.. 10లోగా నమోదు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** వానాకాలం (ఖరీఫ్) సీజన్‌లో సన్న రకం వరి సాగు చేసిన రైతులు తమ వివరాలను సెప్టెంబరు 10లోగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ మండల అధికారి మహమ్మద్ జానిమియా సూచించారు.ప్రభుత్వం గుర్తించిన ఏడు రకాల సన్న వరి రకాలు సాగు చేసిన రైతులు ఈ నమోదు ప్రక్రియను పూర్తి చేయాలి.గుర్తింపు పొందిన డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేసిన వారు ఆయా డీలర్ల వద్ద, సొంత విత్తనాలు లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు తీసుకున్న వారు గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) వద్ద వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. బీపీటీ5204 (సాంబమసూరి), ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం1638 (కూనారం సన్నాలు), జైశ్రీరామ్, హెచ్ఎంటీ సోనా,డబ్యూజీఎల్44 (సిద్ధి/వరంగల్ సన్నాలు), కేఎన్ఎం7715 రకాలు ప్రభుత్వ గుర్తింపు పొందినవని పేర్కొన్నారు.

# అసెంబ్లీ సాక్షిగా మహిళ ఎమ్మెల్యేలపై దుశ్చర్య..!

### ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేసిన మాజీ ఎమ్మెల్యే బొల్లం



**ప్రజాపక్షం/కోదాడ:** అసెంబ్లీ సమావేశాలకు వెళ్తున్న బిఆర్ఎస్ అగ్రనేతలు కెటిఆర్, హరీష్‌రావులతో పాటు మహిళ ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి లపై పోలీసుల దుశ్చర్య ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రోద్భలంతోనే జరిగిందని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం ఈ దుర్ఘటనను నిరసిస్తూ కోదాడ పట్టణంలో ప్రధాన రహదారిపై నెలకొన్న తెలంగాణ తల్లి విగ్రహం ఎదుట బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ధర్నా నిర్వహించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఇదేమి రాజ్యం.. పోలీస్ రాజ్యం. కాంగ్రెస్ ప్రభుత్వం కాదు, కర్కశ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ప్లకార్డులు చేతబొని నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళ ఎమ్మెల్యేలన్న కనీస గౌరవం లేకుండా పోలీసులతో ముఖ్యమంత్రి దాడి చేయించారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు భంగం వాటిల్లిందని ఈ సంఘటనతో నిర్ధారణ అయిందని, హోంమంత్రిగా విఫలమైన రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మహిళ ఎమ్మెల్యేలపై దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ధర్నాలో బిఆర్ఎస్ నాయకులు బట్టు శివాజీ, జానకిరామాచారి, తాళ్లూరి శ్రీనివాస్, భూపాల్‌రెడ్డి, కందిబండ సత్యనారాయణ, శీలం సైదులు, మధుసూదన్‌రెడ్డి, దేవ్లానాయక్, జానిపాషా, ఎస్‌కె నయీం, చీమ నరేష్, భాగ్యమ్మ, అబ్బు, శ్రీకాంత్, క్రాంతి, వెంకట్, ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

# పట్టణంలో మౌలిక సదుపాయలు, అభివృద్ధికి కృషి

### మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలో మౌళిక సదుపాయలు, అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 17 అంశాలకు 18.75 లక్షల రూపాయల పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా వార్డుల కౌన్సిలర్లు వార్డులలో నెలకొన్న ప్రజా సమస్యలు ప్రధానంగా రోడ్లు, డ్రైనేజీలు, వీధి లైట్లు, చేతిపంపు రిపేర్లు, తాగునీరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, పెన్షన్లు, చెత్తబండి వీధుల్లోకి రాకపోవడం తదితర సమస్యలను పరిష్కరించాలని చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ వార్డు కౌన్సిలర్లు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషిచేస్తానన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో పట్టణంలో 15 కోట్ల రూపాయలతో పట్టణంలోని అన్ని వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. ప్రజలకు అవసరమైన రోడ్లు, డ్రైనేజీలు తదితర పనులను త్వరగా ప్రారంభిస్తామని అన్నారు. కుక్కల బెడద నియంత్రించేదుకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నాగరాజు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, పలు శాఖల అధికారులు, కార్యాలయ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుంది

### 420 హామీలు.. అమలెక్కా సర్కారు వైఖరిపై అంబేద్కర్‌కు వినతి

**ప్రజాపక్షం/నకిరేకల్:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, రాజ్యాంగం కల్పించిన ప్రజల హక్కులను కాలరాస్తోందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు,ఆరు గ్యారెంటీల్లో ఎన్ని అమలు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం నకిరేకల్‌లో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా, కౌలు రైతులకు సాయం, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, పింఛన్ల పెంపు వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. ఎన్నికల ముందు హామీలతో ప్రజలను అమలును విస్మరించిందని ఆరోపించారు. ప్రజా సమస్యలు,హామీల అమలుపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను ఉపయోగిస్తూ ప్రభుత్వం నియంతృత్వ వైఖరిని అవలంబిస్తోందని ధ్వజమెత్తారు. ప్రశ్నించే హక్కు,నిరసన తెలిపే స్వేచ్ఛ రాజ్యాంగం ప్రజలకు కల్పించిందని గుర్తుచేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని, తెలంగాణ ప్రజల అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకటరెడ్డి, సోమ యాదగిరి, నోముల కేశవరాజు, గుండగొని జంగయ్యగౌడ్, పేర్ల కృష్ణకాంత్, గొర్ల వీరయ్య,చెట్టుపల్లి జానయ్య పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు జయప్రదం చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** భూమికోసం, భుక్తికోసం పేద ప్రజలను వెట్టి చాకిరి నుండి విముక్తి చేయటం కోసం నైజాం నవాబులపై, నాటి దొరలపై దేశ్‌ముఖ్‌లపై, భూస్వాములపై, ఖాసీం రజ్వీ, రజాకారు సేనలకు వ్యతిరేకంగా పేద ప్రజల పక్షాన పోరాడి అమరులైన, అమరవీరుల జ్ఞాపకార్థం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 16వ తేదీ వరకు జరిగే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను మండలంలోని అన్ని గ్రామ గ్రామన జరిపి అమరుల ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు కార్యకర్తలను కోరారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని పొనుగోడు గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధులు పొనుగోడు గ్రామ మాజీ సర్పంచ్, తన ఆస్తిలో తన పిల్లలతో సమానంగా మూడోవంతు సిపిఐ పార్టీకి విరాళం ఇచ్చిన దాత త్యాగశీలి కామ్రేడ్ అనుమాల లింగయ్య స్మారకస్తూపాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కడియాల అప్పయ్య, జిల్లా కనకయ్య, వేశాల ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి పంచామృతాభిషేకాలు

**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** పట్టణంలోని శ్రీకోదండ రామాలయంలో కొలువైన ఆంజనేయ స్వామికి మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకాలు చేశారు. ఆలయ పూజారి కొలచిన దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో వేదమంత్రాలతో సంప్రదాయ సిద్ధంగా ఆవు, పాలు, ఆవు నేయి పంచదార, గంధం, తేనే వివిధ రకాల పండ్ల రసాలతో అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెన్నెల ప్రవీణ్‌కుమార్, శిల్ప, చింతకుంట్ల శ్రీనివాస్ శివకుమారి దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన ప్రసాదాలను ఆలయ కమిటి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి, భక్తులు పాల్గొన్నారు.

## 10న.మహా ధర్నాను విజయవంతం చేయండి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రభుత్వ వైఖరికి నిరసనగా దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు టీజే ఈ జెఎసి ఆధ్వర్యంలో ఈ నెల 10న నిర్వహించే చలో హైదరాబాద్ మహాధర్నాకు డివిజన్ లోని పెన్షనర్లు భారీగా తరలి రావాలని తాప్రా జిల్లా ఉపాధ్యక్షులు యానాల కృష్ణారెడ్డి కోరారు.మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెండవ పిఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు డి.ఏ ల నగదు చెల్లించాలని, ఉద్యోగులు పెన్షనర్ల పెండింగ్ బిల్లులను కనీసం నెలకు రూ. 2000 కోట్ల చొప్పున చెల్లించాలని సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## ప్రపంచాన్ని అర్థం చేసుకోవడమే నిజమైన చదువు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** చదవడం,రాయడం తోపాటు ప్రాపంచిక సమస్యలపై అవగాహన కలిగి ఉండటమే అసలైన అక్షరాస్యత అని ప్రభుత్వ డిగ్రీ కళాశాల నకిరేకల్ ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బెల్లి యాదయ్య అన్నారు. ప్రజల హక్కులు, జీవన వనరులు, భూగ్రహానికి ఎదురవుతున్న ముప్పు, మానవాళి శ్రేయస్సుపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూ చించారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.హరిత అనుసంధానకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, నర్సింహాచారి, రవీందర్, ఉపేందర్, ఉదయ్ కుమార్, కార్యాలయ సిబ్బంది వెంకన్న, సుదర్శన్, వెంకట్‌రెడ్డి, కార్తీక్, వి ద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాల్లో డీజేలకు అనుమతి లేదు

**ప్రజాపక్షం/నకిరేకల్ :** వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని కట్టంగూరు ఎస్ఐ మునుగోటి రవీందర్ సూచించారు. మండపాలు,ఊరేగింపుల్లో డీజేలు, అధిక శబ్దంతో కూడిన లౌడ్ స్పీకర్లకు అనుమతి లేదని తెలిపారు. స్పీకర్లను తక్కువ శబ్దంతో రాత్రి 10 గంటల వరకు మాత్రమే వినియోగించాలని,నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కలగకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలని సోషల్ మీడియాలో మనోభావాలను దెబ్బ తీసే పోస్టులు చేయొద్దని సూచించారు.

## సునీల్‌కు డాక్టరేట్ ప్రదానం

ప్రజాపక్షం/చిట్యాల : నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి పరిధిలోని శివనేని గూడెంకు చెందిన రుద్రవరం సునీల్‌కు ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకున్నారు. ఉస్మానియా యూనివర్సిటీ 85వ స్నాతకోత్సవం ఠాగూర్ ఆడిటోరియంలో జరగగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా హాజరయ్యారు. సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్‌లో 'ఇంపాక్ట్ ఆఫ్ పావర్టీ ఎలివేషన్ ప్రోగ్రామ్స్ ఆన్ షెడ్యూల్ క్యాస్ట్ విత్ స్పెషల్ రిఫరెన్స్‌టు ఇందిరా క్రాంతి పథకం(ఐకెపి) ఇన్ నల్లగొండ డిస్ట్రిక్ట్ ఆఫ్ తెలంగాణ స్టేట్' అన్న అంశాన్ని సునీల్ విజయవంతంగా పూర్తి చేశారు. భారత్ బయోటెక్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎం. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ నేను సాధించిన ఈ విజయం జీవితంలో మర్చిపోలేనిదని, దీని వెనుక తన తల్లిదండ్రులు, గురువుల ప్రోత్సాహం మరవలేనిదని అన్నారు.

## సమతుల్య ఎరువులతో అధిక దిగుబడులు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: వరి పంటలో అధిక, నాణ్యమైన దిగుబడులు సాధించాలంటే నేల స్వభావం, పంట దశకు అనుగుణంగా సమతుల్యంగా ఎరువులను వినియోగించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయ అధికారి ఎం. బుష్యేంద్రమణి రైతులకు సూచించారు. మిర్యాలగూడ మండలం యాద్గార్‌పల్లి గ్రామంలో మంగళవారం పొలాల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల వరి పొలాలను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడారు. వరిలో ఎరువుల యాజమాన్యంలో భాగంగా రైతులు ఎరువులు వేసే ముందు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని స్పష్టం చేశారు. భూసార పరీక్ష ఆధారంగా సిఫారసు చేసిన భాస్వరం, పొటాష్ ఎరువులను చివరి దుక్కిలో లేదా దమ్ములో తగిన మోతాదులోనే వేసుకోవాలని సూచించారు. అందువల్ల రైతులు విచక్షణారహితంగా ఎరువులు వాడకుండా భూసార ప రీక్ష నివేదికల ఆధారంగా సమతుల్య ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసా య శాఖ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## తాత్కాలిక జాబితా విడుదల

ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :సూర్యాపేట జిల్లా పరిధిలోని 5 ఐసిడిఎస్ ప్రాజెక్టులలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, అంగన్‌వాడీ ఆయాల పోస్టుల భర్తీ తాత్కాలిక జాబితా విడుదల చేసినట్లు జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖాధికారి కె. నరసింహారావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక జాబితాను సంబంధిత గ్రామ పంచాయితీలలో, మున్సిపల్ పరిధిలో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ జాబితాపై అభ్యర్థులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ప్రకటన వెలువడిన నాటి నుండి 3 రోజుల లోపు అనగా తేది. 09.09.2026 నుండి 11.09.2026 సాయంత్రం 5 గంటల లోపు సంబంధిత ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అభివృద్ధి పథకాధికారి కార్యాలయంలో రాతపూర్వకంగా తగిన ఆధారాలతో సమర్పించాలని కోరారు. గడువు దాటిన తర్వాత వచ్చే అభ్యంతరాలు స్వీకరించబడవని స్పష్టం చేశారు.

# కరాటే పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభ



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో టైకా కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో మిర్యాలగూడకు చెందిన సుమన్ షోటోకాన్ కరాటే అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ పతకాలు సాధించారు. అకాడమీ విద్యార్థుల ప్రతిభను పురస్కరించుకుని మంగళవారం పట్టణంలో విజేతలకు అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఫౌండర్ మాస్టర్ బూడిద సైదులు, సీనియర్ కరాటే మాస్టర్ బాండవత్ రామకృష్ణ నాయక్ పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ సందర్భంగా బూడిద సైదులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చిన్నతనం నుంచే కరాటే శిక్షణ తీసుకోవడం ద్వారా ఆత్మరక్షణ తో పాటు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పొందుతారని ఆకాంక్షించారు. వివిధ విభాగాల్లో పతకాలు సాధించిన క్రీడాకారుల వివరాలను వెల్లడించారు.అండర్8 విభాగంలో గ్రీష్మ, తనుశ్రీ, హర్షవర్ధన్, ధనుష్‌లు వైట్ బెల్ట్ కటాస్‌లో గోల్డ్ మెడల్స్ సాధించారు. . దత్తాత్రేయ వైట్ బెల్ట్ కటాస్‌లో సిల్వర్, గుండా కార్తికేయ బ్రౌన్ బెల్ట్ కటాస్, ఫైట్ విభాగాల్లో సిల్వర్, ఉదయ్ వైట్ బెల్ట్ కటాస్‌లో బ్రాంజ్, సహస్ర బ్లూ బెల్ట్ కటాస్‌లో సిల్వర్, శ్రీజ బ్లూ బెల్ట్ కటాస్, ఫైట్ విభాగాల్లో సిల్వర్ మెడల్స్ సాధించారు. అండర్18 విభాగంలో దాసరి దుర్గారాజ్ పర్పుల్ బెల్ట్ కటాస్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నాం



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బిఆర్‌ఎస్ నాయకులు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, బిఆర్‌ఎస్ నాయకులు మాజీ సీఎం కెసిఆర్, కెటిఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని సూర్యాపేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే దళితులను ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి తాను ముఖ్యమంత్రి అయ్యి రాజభోగాలు అనుభవించి కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేశారని ఆరోపించారు. అంతేకాకుండా దళితులను అగౌరవపరుస్తూ సిఎల్‌పి నేత బట్టి విక్రమార్క చేసినటువంటి పాదయాత్రను హేళన చేస్తూ అగౌరవపరిచారని గుర్తు చేశారు. దళితుల పేరు చెప్పుకొని ముఖ్యమంత్రి అయ్యి దళిత జాతికి దళితబంధు ఇప్పిస్తామని లక్షల రూపాయల కమీషన్ల రూపంలో దళిత ప్రజల నుండి సంపాదించుకున్నారని దుయ్యబట్టారు. కెసిఆర్ అసెంబ్లీకి రాకుండా ఇప్పటి వరకు రూ.12కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ ప్రజా సమస్యలపై మాట్లాడకుండా ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, పట్టణ అధ్యక్షులు వెలుగు వెంకన్న, చివ్వెంల మండల అధ్యక్షులు వీరన్న నాయక్, సేవాదల్ జిల్లా అధ్యక్షులు ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్లు కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, రాజేష్ రెడ్డి, నాగుల వాసు, బానోతు సైదులు నాయక్ పాల్గొన్నారు.

# మహిళా ప్రజాప్రతినిధులపై అనుచిత వైఖరి సిగ్గుచేటు

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: శాసనసభ వేదికగా బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిలతో పాటు ఎమ్మెల్సీలను అవమానించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవర్తించడం అత్యంత హేయమైన చర్య అని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు తీవ్రంగా ఆక్షేపించారు. మహిళా ప్రజాప్రతినిధుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించిన తీరును నిరసిస్తూ బీఆర్‌ఎస్ పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం మిర్యాలగూడలో బహుజన మహిళా గృహపాటల నిరసన ర్యాలీ జరిగింది. రెడ్డి కాలనీలోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ముందుగా నియోజకవర్గ స్థాయి మహిళా నాయకులు, కార్యకర్తలు సమావేశమై అసెంబ్లీలో చోటుచేసుకున్న పరిణామాలను నిరసిస్తూ తీర్మానం చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి నాగార్జునసాగర్ ప్రధాన రహదారి మీదుగా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. రాజ్యాంగ శిల్పి అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ ప్రజలచే ఎన్నుకోబడి నియోజకవర్గ సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీకి వెళ్లిన సీనియర్ మహిళా సభ్యుల పట్ల అధికార పక్షం హుందాతనం లేకుండా ప్రవర్తించడం ప్రజాస్వామ్యాన్ని పరిహసించడమేనన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, మగ్గంపాష, చౌగాని బిక్షంగౌడ్, ఎండి. మాజిద్, మాలావాత్ రవీందర్ నాయక్, బిఆర్‌ఎస్ పార్టీ మహిళా నాయకులు, పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై పరుష పదజాలంతో మాట్లాడిన ఎమ్మెల్సీ తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. 1974లో ఏర్పడిన ఎస్‌సి కార్పోరేషన్‌ను గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే నిర్వీర్యం చేశాయన్నారు. అనేక మంది దళిత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఎస్‌సి కార్పోరేషన్ నేడు నిరుపయోగంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్ల డిక్లరేషన్ ప్రకారంగా ఎస్‌సి కార్పోరేషన్‌కు 1000 కోట్ల రూపాయలు కేటాయించి ఎస్‌సి కార్పోరేషన్‌కు జీవం పోయాలని కోరారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం కేసుల్లో ఎక్స్‌గ్రేషియాలు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులాంతర వివాహితులకు రావాల్సిన పెండింగ్ ప్రోత్సాహకాలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటి సభ్యులు రెమిడాల పరశురాములు, జిల్లా ఉపాధ్యక్షులు సుధాకర్, ఇరుగు రమణ, నందిగామ సైదులు, దుర్గారావు పాల్గొన్నారు.

## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికావు

ప్రజాపక్షం/మిర్యాలగూడ: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్సీలు అనుచితమైన వ్యాఖ్యలు చేయడాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. మిర్యాలగూడ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ మాట్లాడారు. చట్టసభల్లో, ముఖ్యంగా పెద్దల సభగా పిలిచే మండలిలో ఉన్న ప్రజాప్రతినిధులు సమాజానికి ఆదర్శంగా ఉండాలని హితవు పలికారు.రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య వ్యవస్థలను, రాజ్యాంగబద్ధమైన పదవులను దిగజార్చేలా ప్రవర్తించడం ఎంతమాత్రం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. స్పీకర్ స్థానంలో ఉన్న వ్యక్తిని గౌరవించాల్సిన బాధ్యత సభలోని ప్రతీ సభ్యుడిపై ఉందన్నారు. బీఆర్‌ఎస్ నేతలు తమ అహంకార ధోరణిని పక్కన పెట్టి, సభాపతి స్థానానికి తగిన గౌరవం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ నాయకులు మచ్చా సైదులు, పొట్ల శంకర్రావు, గర్దాస్ ప్రభాకర్, శ్రీకాంతాచారి, లింగనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాల్లో డిజెల వినియోగంపై నిషేధం

ప్రజాపక్షం/చివ్వెంల : రానున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలను పురస్కరించుకొని చివ్వెంల పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజె సిస్టమ్స్ యజమానులతో ఎస్ఐ మహేశ్వర్ ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల కమిటీలకు గానీ, ఊరేగింపులకు గాని ఎలాంటి డిజె సిస్టమ్స్‌ను అద్దెకు ఇవ్వకూడదని, ఉపయోగించకూడదని యజమానులు ఖచ్చితమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గణేష్ పండల్స్, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో డిజెల వినియోగంపై పూర్తిగా నిషేధం ఉందని స్పష్టం చేశారు. ఈ నిబంధనలను ఉల్లంఘించి ఎవరైనా డిజెలను ఏర్పాటు చేసినా లేదా సరఫరా చేసినా వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజె యజమానులందరిని చట్ట నిబంధనలకు కట్టుబడి ఉండేలా చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు, ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సహకరించి పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై మధు వ్యాఖ్యలు హేయం

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు అత్యంత హేయమని మాల మహానాడు జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్లపల్లి రవి మండిపడ్డారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగబద్ధమైన అత్యున్నత పదవిలో ఒక దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా కొనసాగడాన్ని కొందరు బీఆర్‌ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత సమాజం పట్ల ఆ పార్టీకి ఉన్న వివక్షతకు తాతా మధు చేసిన వ్యాఖ్యలే ప్రత్యక్ష నిదర్శనమని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అసభ్యకర వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ బీఆర్‌ఎస్ అధినేత కే.చంద్రశేఖర్ రావు వెంటనే దళిత సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త డాక్టర్ జాడీ రాజు, మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షులు బొప్పని నాగేష్, నల్గొండ రియల్ ఎస్టేట్ అధ్యక్షులు తాళ్లపల్లి నరసయ్య, మాల మహానాడు రాష్ట్ర కమిటీ సభ్యులు చిలుకూరి అభినవ్, మాల మహానాడు జిల్లా నాయకులు తాళ్లపల్లి దేవరాజ్, పగిడిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రెయిన్‌బో పాఠశాలలో రేడియో హబ్

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల కేంద్రంలోని రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం రేడియో హబ్‌ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ మారం ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ రేడియో హబ్ ఏర్పాటుతో విద్యార్థులలో ఆత్మ విశ్వాసం, ఆంగ్ల భాషలో మాట్లాడే నైపుణ్యం, నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చెందడం, ప్రజా ప్రసంగ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. విద్యార్థులు పాఠ్య పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి ఆలోచనలు స్పష్టంగా వ్యక్త పరచడం, ధైర్యంగా మాట్లాడడం, ఇతరులతో సంభాషించడంతో నైపుణ్యం పెంపొందుతుందని అన్నారు. వార్తలు చదవడం, పాల్గొనే అవకాశాన్ని ఈ రేడియో హబ్ ద్వారా విద్యార్థులకు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతి సహకారంతోనే నీటి విడుదల

**ప్రజాపక్షం/నడిగూడెం:** కోదాడ ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సహకారంతోనే సాగర్ నీటి ద్వారా ఎత్తిపోతలతో చెరువులు నింపుతున్నట్లు నడిగూడెం సహకార సోసైటీ మాజీ చైర్మన్ పుట్టా రమేష్ తెలిపారు. మంగళవారం బృందావనపురం సాగర్ ఎడమకాలువకు అనుబంధంగా ఉన్న ఎల్34 ఎత్తిపోతల పథకం ద్వారా బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాల చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేశారు. ఈ నీటి విడుదల చేయడం ద్వారా రెండు చెరువులునిండుతాయని, బోర్లలో, బావుల్లో భూగర్భజలాలు పెరుగుతాయని రైతులు ఇబ్బందులు తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం ఇన్‌ఛార్జి పుట్ట వీరబాబు, రైతులు మాన్యం వీరారెడ్డి, రణబోతు శ్రీనివాసరెడ్డి, కంబాల వీరబాబు, పుట్ట చంద్రయ్య, పుట్ట నరేష్, మామిడి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ధ్యానంతోనే శారీరక రుగ్మతలు దూరం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** ధ్యానంతోనే శారీరక రుగ్మతలు దూరమవుతాయని పిరమిడ్ సోసైటీ ధ్యాన సూర్యాపేట మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో పిరమిడ్ సోసైటీ ధ్యాన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులందరూ ప్రతిరోజు ధ్యానం చేయాలని, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని, ప్రతి ఒక్కరు ధ్యానం వైపు మల్లాలని సూచించారు. ధ్యానం మన ప్రాణంగా భావించాలని, విద్యార్థులు చదువుకునే సమయంలో ధ్యానం చేయడం వల్ల వారి లక్ష్యం మార్గం సుగుమం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.ప్రసన్నకుమారి, నాగరాజు, సతీష్‌కుమార్, శైలజ, కందుల శివకృష్ణ, డాక్టర్ శ్రావణ్‌కుమార్, దామ్ల, వీరభద్రం, మల్లికార్జున్‌రెడ్డి, అనిల్, శ్రీను, నవాబు,శేఖర్ పాల్గొన్నారు.

## కెసిఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు

### పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/నడిగూడెం:** తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌పై షాద్‌నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వీరపల్లి శంకరయ్య తీవ్రంగా అనుచిత వ్యాఖ్యలు చేశారని, కెసిఆర్‌ను ఈ రాష్ట్రానికి పట్టిన పీడ అంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదని బిఆర్ఎస్ మండల నాయకులు అనంతుల ఆంజనేయులు తీవ్రంగా ఖండించారు. రాజకీయంగా ఎవరికైనా విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని, అయితే ఒక మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష పార్టీ అధినేత మరణాన్ని కోరుతూ ర్యాలీలు, నినాదాలు చేయడం రాజకీయ సంస్కారానికి, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. సంబంధిత వ్యాఖ్యలు, ర్యాలీపై సమగ్రంగా విచారణ జరిపి, చట్టపరంగా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నడిగూడెం పోలీస్ స్టేషన్‌లో పిర్యాదును ఎస్ఐ తేజస్విని కి అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆరెఎస్ నాయకులు బోనగిరి ఉపేందర్, దాసరి శ్రీనివాస్, ఎస్‌కె జలీల్, ప్రవీణ్, నూకపంగు ఈదయ్య, శ్రీరాముల శేషు, కుంభజడ శ్రీను, రామనర్సయ్య పాల్గొన్నారు.

## కుమ్మర సంఘం మండల అధ్యక్షుడిగా బొడ్డుపల్లి గణేష్

**ప్రజాపక్షం/తుంగతుర్తి (నూతనకల్) :** తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి గణేష్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాలకు చెందిన చలిగంటి శ్రీనివాసులును ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏడుకొండల వెంకటేశం తెలిపారు. మంగళవారం నూతనకల్ మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్‌లో తుంగతుర్తి నియోజక వర్గ ఇంచార్జి కోటమర్తి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా కన్వీనర్ చలిగంటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశంలో ఎన్నుకున్నట్లు తెలిపారు. కుమ్మరి సంఘం నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కుమ్మరి సంఘం అభివృద్ధి చెందే విధంగా తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం వెంకటనర్సు, రాచకొండ చంద్రయ్య, ఏనుగతల సోమయ్య, బొడ్డుపెల్లి అంజయ్య, దరిపెల్లి వీరన్న, ఏనుగతల రవి పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

### అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకుల వినతి



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఇతర హామీలను అమలు చేయడంలో విఫలమైందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అదేశాలతో హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రైతులు, మహిళలు, కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థులు, వృద్ధులకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగేశ్వరరావు, కడియం వెంకటరెడ్డి, అంజిరెడ్డి, అరిబండి సురేష్‌బాబు, ఇరుగు పిచ్చయ్య, బెల్లంకొండ అమర్‌గౌడ్, బచ్చు శ్రీనివాసరెడ్డి, చెన్నబోయిన సైదులు, మోర్తాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ సాధనకు పూర్తి మద్దతు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ వచ్చేంత వరకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు తెలిపారు. బుల్లెట్ ట్రైన్ సాధన రిలే నిరాహార దీక్షలో భాగంగా మంగళవారం 26వ రోజు సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు ఆధ్వర్యంలో దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన విధంగా జాతీయ రహదారి 65 కు సమాంతరంగా సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ అలైన్‌మెంట్‌ను ఫైనల్ చేయాలని డిమాండ్ చేశారు. బుల్లెట్ ట్రైన్ జిల్లా కేంద్రానికి రావడంతో ద్వారా వాణిజ్య, వ్యాపార, విద్య, ఉద్యోగ, ఉపాధి మెరుగుపడుతుందన్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ పివిసి కంపెనీ ఎండి మీలా మహదేవ్ దీక్షలో పాల్గొన్న వారికి పూలదండలు వేసి మద్దతు తెలిపారు. ఈ దీక్షకు పట్టణ ప్రముఖులు పెద్దిరెడ్డి రాజా, గండూరి ప్రకాష్, జుట్టుకొండ సత్యనారాయణ, కర్నాటి కిషన్, ధర్మార్జున్, వూర రామ్మూర్తి యాదవ్, రాపర్తి శ్రీనివాస్, మొరిశెట్టి కోటేశ్వరరావు, భూపతి రాములు, మిర్యాల వెంకటేశ్వర్లు, చల్లమల్ల నరసింహులు సంఘీభావం ప్రకటించారు. దీక్షలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఉప్పల సత్యనారాయణ, బిక్కుమల్ల కృష్ణ, వుప్పల శ్రవణ్ కుమార్, బ్రహ్మాండ్లపల్లి మురళీధర్, చల్లా లక్ష్మయ్య, తోట శ్యామ్‌ప్రసాద్, మంచాల రంగయ్య, కర్నాటి రవి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ప్రస్తావించినట్లు బిఆర్ఎస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అంగిరేకుల నాగార్జున తెలిపారు. మంగళవారం సూర్యాపేట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనంతరం బిఆర్ఎస్ కౌన్సిలర్లతో కలిసి మీడియాతో మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ప్రజా సమస్యలను పక్కకు పెట్టి అజెండా ఆమోదమే ప్రధానంగా సాగిందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించకుండా అనవసర విషయాలపై అధికార పార్టీ కౌన్సిలర్లు మాట్లాడి సమయాన్ని వృధా చేశారన్నారు. మున్సిపాలిటిలో 800 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తుంటే వార్డుల్లో కేవలం ఇద్దరు ముగ్గురు మాత్రమే పని చేస్తున్నారని దీంతో పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారిందన్నారు. మిగిలిన వారంతా ఎక్కడ పనిచేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. పట్టణంలో గత పదేండ్లలో లేని మంచినీటి కొరత ప్రస్తుతం ఉందన్నారు. బిఆర్ఎస్ కౌన్సిలర్లు సూర్యాపేట పట్టణ ప్రజల తరపున వారి సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు గండూరి పావని కృపాకర్, ఈద ప్రవీణ్, పడదల సైదులు, తాహేర్ పాషా, జ్యోతి, ఇందుశ్రీ, విజయనాయక్ పాల్గొన్నారు.

# సామాజిక శాస్త్రంలో మొగలాయికోట గ్రామవాసికి పిహెచ్‌డి పట్టా




**ప్రజాపక్షం/అనంతగిరి:** ఉస్మానియా విశ్వ విద్యాలయం 85 స్నాతకోత్సవ వేడుకలు మంగళవారం హైద్రాబాద్‌లో ఠాగూర్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ గవర్నర్ శ్రీ శివప్రతాప్ శుక్లా, భారత్ బయోటెక్ సిఎండి పద్మశ్రీ డాక్టర్ కృష్ణ ఎల్లా, ఉస్మానియా విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మోలుగరం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో పిహెచ్‌డి పూర్తి చేసిన పరిశోధకులకు పట్టాలను ప్రధానం చేశారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల మొగలాయికోట గ్రామానికి చెందిన వన్నాపురం నరహరి సామాజిక శాస్త్రంలో పిహెచ్‌డి పట్టా అందుకున్నారు. హైద్రాబాద్ జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్‌తో జీవిస్తున్న వ్యక్తులతో ఉన్న సామాజిక అధ్యయనము అనే అంశంపై ఆయన పరిశోధన చేశారు. హెచ్ఐవితో జీవిస్తున్న వ్యక్తులు ఎదుర్కొంటున్న వివక్ష వాటి ప్రభావాలను సామాజిక శాస్త్ర దృక్కోణంలో ఆయన పరిశోధించారు. నేడు ఈ అవార్డు అందుకున్నారు.

## విబిజి రాంజి పనులు పరిశీలించిన జడ్పి సిఇఒ

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని బృందావనపురం, వేణుగోపాలపురం గ్రామాల్లో జరుగుతున్న విబిజి రాంజీ పనుల ఫాం ఫాండ్, పండ్ల తోటలను జడ్పి సిఇఒ బి.శీరిష మంగళవారం పరిశీలించారు.కూలీలు, సిబ్బందికి జలసిరి పనుల ఆవశ్యకతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విబిజిరాంజీ సిబ్బంది పాల్గొన్నారు.

## తారు రోడ్డుకోసం ఎదురుచూపులు

**ప్రజాపక్షం/అనంతగిరి:** మీట్యాతండా నుండి వసంతాపురం , తెల్లబండతండా, త్రిపురవరం, కొత్తగోల్‌తండా వెళ్లు రహదారి గత 30 సంవత్సరాల నుండి రహదారి సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి గుంతలమయంగా కంపచెట్లతో నిండిపోయి వాహనాదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షకాలం చిన్నపాటి వర్షానికి బురదమయమై అధ్వాన్నంగా మారిందని సంబంధిత అధికారులకు, పాలకులకు ఎన్నిసార్లు బిటిరోడ్డుగా మార్చాలని విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సంబంధిత అధికారులు రహదారికి మరమ్మతులు చేసి శాశ్వత పరిష్కారం కోసం బిటి రోడ్డు వేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## విద్యతోనే సమాజంలో గుర్తింపు

**ప్రజాపక్షం/నడిగూడెం:** విద్యతోనే నేటి సమాజంలో గుర్తింపు లభిస్తుందని సన్మార్గము సత్ప్రవర్తనతో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని లక్ష్యసాధనకు కృషి చేయాలని నడిగూడెం కెఎల్ఎన్ కళాశాల ప్రిన్సిపాల్ విజయనాయక్ కోరారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం పురస్కరించుకుని జాతీయ సే టవా పథకం యూనిట్ 1, అండ్ 2 ఆధ్వర్యంలో మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ సేవా పథకం యూనిట్ అధికారులు కర్నాటి శ్రీధర్, జి.నా గరాజు, అధ్యాపకులు కృష్ణ, మహేష్, ఉపేందర్, పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీ వల్ల రోగులకు శాశ్వత ఉపశమనం

**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఫిజియోథెరపి వల్ల మానసిక, శారీరక రుగ్మతలు కలిగిన రోగులకు శాశ్వత ఉపశమనం కలుగుతుందని చందన ఫిజియోథెరపి కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చందన విద్యాసంస్థలో 75వ ప్రపంచ ఫిజియోథెరపీ డే సందర్భంగా ముఖ్య అతిథిలుగా యాజమాన్య డైరెక్టర్ కె. మధుసూదన్ రెడ్డి, విద్యావిషయక పాలనాధికారి గుండా రమేష్ మాట్లాడుతూ అచేతనంగా ఉన్న రోగిని చైతనంగా తమ యొక్క ఫిజియోథెరపి సేవలతో, పునరావాస కేంద్రంలోని మెదడు, కండర సంబంధిత వ్యాధులకు ఫిజియోథెరపీ విద్య ఎంతో పవిత్రమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడిగా చత్రునాయక్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట జిల్లా ఆరోగ్యశ్రీ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా ధరావత్ చత్రు నాయక్ మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కమిటి సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా వి. వెంకటలక్ష్మి , ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సురేష్, గురుప్రసాద్, మధు, సహాయ కార్యదర్శులుగా ఎం. సుజాత, కృష్ణకుమార్, నరసింహారావు, రాధ, కోశాధికారిగా ఎస్. రమేష్, గౌరవ అధ్యక్షులుగా మండవ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా వేణుగోపాల్ రెడ్డి, గఫార్‌లను ఎన్నుకున్నారు.

## కామ్రేడ్ పల్లా సుధీర్‌రెడ్డికి నివాళులు



**ప్రజాపక్షం/డిండి :** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి కుమారుడు కామ్రేడ్ పల్లా సుధీర్‌రెడ్డి హైదరాబాద్ పెస్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించారు. వారి స్వగ్రామం పడమటి పల్లి గ్రామంలో మంగళవారం అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తూం బుచ్చిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ డిండి మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, సహాయ కార్యదర్శులు శైలేష్, విజేందర్‌రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు నవీన్, శ్రీను, రవీందర్ శర్మ, హుస్సేన్, జమిల్, చక్రి, ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి విజయ్, సిద్దు తదితరులు ఉన్నారు.

## గణేష్ మంటపాలకు అనుమతి తప్పనిసరి

### ఎస్ఐ సైదులు

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వినాయక చవితిని పురస్కరించుకొని ఏర్పాటు చేసుకునే గణేష్ మండపాలకు మండల పరిధిలోని అన్ని గ్రామాల మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా తెలంగాణ పోలీస్ ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ముందుగా దరఖాస్తు చేసుకొని, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని ఎస్ఐ సైదులు సూచించారు.

## బోనస్ పొందేందుకు 10న ఆఖరు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఖరీఫ్ సీజన్లో ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ పొందేందుకు ఈనెల 10వ తేదీ చివరి తారీఖు అని వ్యవసాయ అధికారి కిషోర్ నాయక్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏడురకాల వ్యవసాయ వంగడాలను సాగు చేసే రైతులు 500 బోనస్ పొందాలంటే విత్తనాలను ఇచ్చిన డీలర్ దగ్గర గాని లేదా స్వీయ ధ్రువీకరణ ద్వారా సంబంధిత వ్యవసాయ అధికారి వద్ద గాని దరఖాస్తు చేసుకోవాలని లేనియెడల ప్రభుత్వం ఇచ్చే బోనస్ కోల్పోతారని సూచించారు.

## స్పీకర్‌ను దూషించడం బాధకరం

**ప్రజాపక్షం/నడిగూడెం:** రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను బిఆర్ఎస్ నాయకులు దూషించడం చాల బాధకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్క బిక్షపతి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం నాడు అసెంబ్లీ సాక్షిగా బిఆర్ఎస్ నాయకులు రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను, వారి తల్లిని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం అన్నారు. దళితుడైన స్పీకర్‌ను అటువంటి పదజాలంతో తిట్టడం యావత్ దళితులందరిని బిఆర్ఎస్ పార్టీకి, ఎమ్మెల్సీ తాత మధుకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

## యోగా సాధన ద్వారా ఏకాగ్రత పెంపొందుతాయి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యోగా అంతర కళాశాలల పోటీలను విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫసర్ కె.అంజి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ప్రొఫసర్ కె. అంజి రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని అన్నారు. యోగా సాధన ద్వారా ఏకాగ్రత, మానసిక ప్రశాంతత, శారీరక దృఢత్వం పెంపొందుతాయని తెలిపారు.విద్యార్థులు ప్రతిరోజూ యోగాను తమ జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.డాక్టర్ మద్దిలేటి పసుపుల మాట్లాడుతూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి యోగా ఎంతో ఉపయోగకరమని అన్నారు. యోగా ద్వారా విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ,ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు యోగా



కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు.ఈ పోటీలలో ప్రథమ బహుమతి పురుషుల విభాగంలో గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ రామన్నపేట ద్వితీయ బహుమతి యూసీసీబీమ్,ఎంజియు మహిళా విభాగంలో ప్రథమ బహుమతి టీఎస్ డబ్ల్యూ ఆర్‌డిసి భువనగిరి 1వ బహుమతి,టిటిడబ్ల్యూ ఆర్‌డిసి సూర్యాపేట 2 స్థానాల్లో నిలిచారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు అధికారులు,డాక్టర్ మురళి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి వివిధ కళాశాల ఫిజికల్ డైరెక్టర్లు యోగా శిక్షకులు,పి రవి,కోమలి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంది సూర్యనారాయణకు లక్ష్మణ్ స్మారక పురస్కారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సమాజ సేవలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ప్రముఖ గాంధీయవాది కంది సూర్యనారాయణకు మిరియాల లక్ష్మణ్ స్మారక పురస్కారం మంగళవారం హైదరాబాద్ కోటిలోని బీసీ సాధికారత సంస్థ ఆడిటోరియంలో నాయి బ్రాహ్మణ జన సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి పురస్కారాన్ని అందజేశారు. సమాజసేవతో పాటు బీసీ సంఘం, నాయి బ్రాహ్మణ సమాజానికి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ రాపోలు సుదర్శన్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫసర్ మోరంగంపెల్లి భాగయ్య, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ అశోక్ కుమార్, ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫసర్ సావిత్రి, చాదర్‌ఘట్ సీతారామలయం ట్రస్ట్ వైస్ చైర్మన్ కె.విజయ్ సాయి, అంబర్‌పేట కృష్ణలు అందజేశారు. ఈ సందర్భంగా కంది సూర్యనారాయణ మాట్లాడుతూ యువత సమాజ సేవలో ముందుకు రావాలని, మహిళలు స్వావలంబన సాధించేలా కుట్టు శిక్షణ అందించేందుకు ప్రత్యేక కేంద్రం భవనం ఏర్పాటు చేయాలని లక్ష్యంతో కృషి చేస్తున్నట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆర్థికంగా వైద్యం చేయించుకోలేని వారికి వైద్యుల సహకారంతో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ జన సంస్థ గౌరవ అధ్యక్షుడు పి.వినోద్‌కుమార్, అధ్యక్షులు శ్రీధర్ మురహరి, ప్రధాన కార్యదర్శి నవనీత, ఉపాధ్యక్షుడు డాక్టర్ సుశీల్ కుమార్, కే.జయంతి, మంజుల, జ్యోష్ణ, వై.రేణుక, డాక్టర్ వెంకటేష్, కార్యదర్శి ఎం.ప్రతాప్, కోశాధికారి వీ.రాజయ్య, నేలపట్ల సత్యనారాయణ, కంది హనుమాన్ ప్రసాద్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారం ద్వారా సామాజిక పరివర్తనకు ఎంబీఏ దోహదపడాలి

### ఉపకులపతి ఖాజా అల్తాఫ్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** మేనేజ్‌మెంట్ విద్యను కేవలం ఉద్యోగాల కోసం కాక సామాజిక పరివర్తనకు సాధనంగా చేపట్టాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు.సోమవారం ఎంజీయూలో నూతనంగా చేరిన ఎంబీఏ, ఇంటిగ్రేటెడ్ ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఎంబీఏ ద్వారా సాధారణ,వెనుకబడిన నేపథ్యం నుంచి వచ్చిన యువత వ్యాపారం,ఆవిష్కరణ,వ్యవస్థాపకత ద్వారా తమ సామర్థ్యాన్ని నిరూపించుకోవచ్చని,నీతి,సమగ్రతతో నడిచే వ్యాపారం ఉపాధి కల్పించడమే కాక పేదరికాన్ని తగ్గిస్తుం



దని అన్నారు.ర్యాగింగ్ పై విశ్వవిద్యాలయం జీరో టాలరెన్స్ విధానం పాటిస్తుందని, ర్యాగింగ్ అమానవీయమని, సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకంగా ఉండాలని, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్‌ప్రొఫసర్ కె.అంజిరెడ్డి, డీన్ ప్రొఫసర్ ఆలువాల రవి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీదేవి, అధ్యాపకులు ప్రొఫసర్ శ్రీలక్ష్మి, సరిత, రమేష్, శ్వేత,వెంకటరమణారెడ్డి, జక్క సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ చెస్ట్ సర్జరీ లేకుండానే అయోర్టా సమస్యకు చికిత్స

### వివరాలు వెల్లండించిన కార్డియాలజిస్ట్ డాక్టర్ రాకేష్‌రెడ్డి

ప్రజాపక్షం/కోదాడ: ఛాతీ బాగంలోని ఆయోర్టా సంక్లిష్ట సమస్యలతో బాధపడుతున్న బాధితులకు ఓపెన్ చెస్ట్ సర్జరీ అవసరం లేకుండానే సోమాజిగూడ, యశోధ హాస్పిటల్‌లో థొరాసిక్, ఎండోవాస్క్యులర్ అమోర్టిక్ రిపేర్ ద్వారా అధునాతన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి అసోసియేట్ కన్సల్టెంట్ కార్డియాలజిస్టు డాక్టర్ రాకేష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణంగా ఓపెన్ అయోర్టిక్ సర్జరీలో ఎక్కువ



ప్రమాదం ఉన్న బాధితులకు ఈ ఇన్వేసివ్ చికిత్స ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. గజ్జల్లోని రక్తనాళం ద్వారా క్యాథెటర్‌ను ప్రవేశపెట్టి, ప్రత్యేకమైన స్టెంట్ గ్రాఫ్ట్‌ను దెబ్బతిన్న అయోర్టా వద్దకు చేర్చి లోపల నుంచి సీల్ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో మేనేజర్ ఉమేష్, అసిస్టెంట్ మేనేజర్ రామ్ ప్రకాశ్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శంకర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి...

**ప్రజాపక్షం/చందంపేట:** మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై అసెంబ్లీలో షాద్‌నగర్ కాంగ్రెస్ ఎంఎల్ఏ శంకర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ చందంపేట మండల బిఆర్ఎస్ నాయకుల పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. నిండు అసెంబ్లీలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గౌరవించకుండా ఎంఎల్ఏ శంకర్ మాట్లాడడం సరికాదని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఎల్ఏ శంకర్‌పై తక్షణమే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే అరెస్ట్ చేయాలని పోలీసులను బిఆర్ఎస్ నాయకులు కోరారు. అదే విధంగా శంకర్‌ను కాంగ్రెస్ పార్టీ నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర మాజీ అధ్యక్షులు జర్పుల లోక్యానాయక్, శివశంకర్, సైదులు, ఉప సర్పంచ్ శ్రీశైలం, సునిత, బాలవర్ధిరాజు, యాదగిరి, రమేష్, గోపాల్, శేఖర్, ఆంజనేయులు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులకు పోలీసుల కట్టుదిట్టమైన మార్గదర్శకాలు డీజేలకు నో

**ప్రజాపక్షం/నందికొండ:** రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత,సామరస్యపూర్వక వాతావరణంలో నిర్వహించాలని విజయపురి టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శీను నాయక్ సూచించారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ నేపథ్యంలో మంగళవారం విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, గణేష్ ఉత్సవాలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు చోటుచేసుకోకుండా మండపాల నిర్వాహకులు నేపథ్యం నుంచి వచ్చిన యువత వ్యాపారం,ఆవిష్కరణ ప్రత్యేక దూరంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్‌ప్రొఫసర్ కె.అంజిరెడ్డి, డీన్ ప్రొఫసర్ ఆలువాల రవి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీదేవి, అధ్యాపకులుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ఎటువంటి మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టొద్దని అలాగే డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించి ప్రశాంతంగా,ఉత్సవాలు నిర్వహించాలని సీఐ శీను నాయక్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో విజయపురి టౌన్ ఎస్ఐ ఎస్. సతీష్,హెడ్ కానిస్టేబుళ్లు,కానిస్టేబుళ్లు,గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ దీవెనతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** శ్రీరేణుక ఎల్లమ్మ దీవెనతో కాలనీ ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానం చైర్మన్ వేముల లక్ష్మయ్య ఆకాంక్షించారు.పట్టణంలోని ద్వారకా నగర్ మేళ్ల దుప్పలపల్లి రోడ్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో మంగళవారం కాలనీవాసులు అమ్మవారికి బోనాలు సమర్పించి మెక్కులు తీర్చుకున్నారు.ఈసందర్భంగా దేవాలయ చైర్మన్ వేముల లక్ష్మయ్య మాట్లాడుతూ ద్వారకా నగర్ లో నూతనంగా శ్రీ రేణుక ఎల్ల మ్మ దేవాలయాన్ని నిర్మించి శ్రీగణపతి సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించి గత మూడు రోజులుగా పలు పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.నూతనంగా నిర్మించిన దేవాలయంలో కాలనీ వాసులంతా అమ్మవారికి బోనాలు సమర్పించిదేవాలయాన్ని నిర్మించి శ్రీగణపతి సుబ్రహ్మణ్య స్వామి విగ్రహాన్ని పూజలు నిర్వహించారని తెలిపారు.అమ్మవారి కృప ప్రజలందరూ పైన ఉండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ వేడుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ వజ్జా సంతోషిని రమేష్,గుంజ శ్రీను,వల్లపు లింగయ్య, నాగరాజు, కే శ్రీను,తమ్మిశెట్టివెంకన్న,కోటయ్య,పోలే వెంకన్న తదిరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన వైఫల్యం

### అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల వైఫల్య పాలన, నెరవేర్చని హామీలకు నిరసనగా నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి నాయకత్వంలో బీఆర్ఎస్ నాయకులు మర్రిగూడ బైపాస్ రోడ్డులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సుమారు 500 మంది మహిళలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా మహిళా ఎమ్మెల్యేలపై దౌర్జన్యం, ప్రతిపక్ష నేతలపై పోలీసు దాడులతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆరోపిస్తూ వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో నేతలు మాట్లాడారు. రవీంద్రకుమార్ మాట్లాడుతూ కేటీఆర్ పిలుపు మేరకు వారం రోజులుగా కాంగ్రెస్ హామీలపై ఆందోళన చేశామని, కేసీఆర్ ప్రభుత్వ పథకాలైన రైతు బీమా, దళిత బంధు, మిషన్ భగీరథ, రైతుబంధు, ఫీజు రీయింబర్స్ మెంట్ నిలిచిపోయాయని, కొత్తగా ఒక్కరికీ ఇవ్వలేదని, పెన్షన్ పెంపు లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో చెరుకు సుధాకర్, కటికం సత్తయ్య గౌడ్, మాలే శరణ్య రెడ్డి,రేగట్టే మల్లికార్జున రెడ్డి,మందడి సైదిరెడ్డి, సింగం రామ్మోహన్, అభిమన్యు శ్రీనివాస్, కరీం పాషా, భువనగిరి దేవేందర్ పాల్గొన్నారు.